మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 10 నవంబరు 2024 పేజీలు 8

# సర్వే వివరాలు పకడ్బందీగా నమోదులు చేయాలి

## - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లుతో అయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లకు పూర్తి సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే కూడా పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామ స్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులతో మాట్లాడుతూ, సర్వే కొరకు జారీ చేసిన బుక్ లెట్ లో మొత్తం 56 అంశాలున్నాయని ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేకు ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ్ రావు, జడ్పీ సీఈవో కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం

## - జిల్లా కలెక్టర్ సీక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తెలిపారు అందుకోసం ఈనెల 10నఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డే.నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 01.01.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవడానికి ఈ రోజు నిర్వహించడం జరుగుతుందనీ, రేపు కూడా ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో నూతన ఓటరు నమోదుకు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సరి చేయుట, మరణించిన వ్యక్తుల వివరాలు తొలగించండంతో పాటు ఈ ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మారిన ప్రతి ఓటరు జాబితాలో మార్పుకు దరఖాస్తు చేసుకోవడానికి రేపు కూడా 10వ తేదీ ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఓటర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

- వైజాగ్, ఒరిస్సా, జాలర్లతో గుడ్డును తోడేస్తున్న మాఫియా
- కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం
- స్థానిక మత్స్య కారుల కడుపు కొడుతున్న మాఫియా గ్యాంగ్
- కేసులు అయితే అవి మాకు మామూలే అంటున్న మాఫియా డాన్లు
- రాత్రి సమయంలో యదేచ్ఛగా తరలిస్తున్న నది సంపద



# కృష్ణాలో... అలవితో... వేట...

**అలంపూర్ మేజర్‌న్యూస్:** నిషేధిత అలివి వలలతో కొంతమంది మాఫియాగా తయారు అయ్యి వివిధ రాష్ట్రాల నుండి అడవి ఉలలతో చేపలను పట్టే గ్యాంగ్ లీడర్లను ఇక్కడ ప్రాంతానికి తీసుకువచ్చి నదిలో ఉన్న సంపదను ఏదో చేస్తూ స్థానిక గ్రామాల మత్స్యకారులకు ఉపాధి లేకుండా నదిలో ఉన్న సంపాదన అంతా దోచేస్తున్న ఈ ప్రాంత అలివి వేట మాఫియాకు అధికారులు అండదండలు ఉన్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి సంవత్సరం కృష్ణా నదిలో నది వెంబడి అలిగి వలల వేట ఈ ప్రాంత మాఫియా గ్యాంగ్ లీడర్లు నది సంపదను దోచేస్తున్నారని అధికారులకు తెలిసిన వారిపై ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకుంటే లేరని స్థానిక మత్స్యకారులు ప్రజలు









అధికారులపై మండిపడుతున్నారు. కృష్ణా నదిలో గత పది రోజుల క్రితం లక్షల విలువ చేసే చిన్న చేపలను స్థానిక ఎమ్మెల్యే మత్స్య శాఖ అధికారులు స్థానిక మత్స్యకారులకు ఉపాధి కొరకు కృష్ణా నదిలో వదిలేయడం జరిగింది. పోలీస్ రెవెన్యూ మత్స్యశాఖ అధికారులు మూడు శాఖలు సమన్వయంతో నదిలో చిన్న గుడ్డును వదలకుండా నిషేధిత అలివులలో చేపలు పడుతున్న వారిపై ఎందుకు నిఘా పెట్టడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అలంపూర్ మండలంలోని గున్నిమల్ల ఉండవెల్లి మండలంలోని మారమునగాల ప్రాంతాలలో అలివివలలు వేట మూడు పువ్వులు ఆరు కాయలుగా మాఫియా గ్యాంగ్ లీడర్లు కొనసాగిస్తున్నారని చెప్పవచ్చు. నదిలో పుట్టిన చిన్న చేప బిడ్డను కూడా వదలకుండా నదిని తోడేస్తుండడంతో నదిలో ఉన్న సంపాదనను ఈ మాఫియా లీడర్లు లక్షలతో సంపాదిస్తూ అటు ప్రభుత్వానికి ఇటు స్థానిక మత్స్యకారులకు నష్టాన్ని చేకూరుతున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఈ అలివి వలల సమస్యలతో అనేక ఘర్షణలు పడి ప్రాణాల మీదికి తెచ్చుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ప్రస్తుతం మూడు పూవులు ఆరు కాయలుగా కృష్ణా నదిలో అలవివలలతో వేటాడుతున్న జాలర్లపై మాఫియా పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ఒకసారి పరిశీలిద్దాం..

**వైజాగ్ వరి సజాలాలతో నదిని తోడేస్తున్న మాఫియా :** ప్రతి సంవత్సరం అలంపూర్ మండల పరిధిలోని గుందిమల్ల, మారమునగాల, గ్రామాల తీరం వెంబడి కృష్ణానది ఉన్నది. మూడు నెలలపాటు కృష్ణా నదిలో నీళ్లు ఉండడంతో వాటిని ఆసరాగా చేసుకొని కృష్ణా నదిపై కన్నేసిన మాఫియా ఎలాగైనా అలవి వల్లల వేటతో నదిలో ఉన్న సంపాదన దోచేసి లక్షలు అక్రమార్గంగా సంపాదించాలని కొంతమంది అలవి మాఫియా నాయకులు తయారై వైజాగ్ ఒరిస్సా రాష్ట్రాలలో ప్రతి సంవత్సరం అక్కడి జాలర్లను ఈ కృష్ణానది ప్రాంతానికి తీసుకురావడం జరుగుతుంది. ముందుగానే ఒరిస్సా వైజాగ్ జాలర్లతో ఒప్పందం చేసుకొని వారికి కావాల్సిన డబ్బులను సమకూర్చి పిల్లాపాపలతో కృష్ణా నది ప్రదేశానికి తీసుకువచ్చి నదిలోని దాదాపు 7, 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న గడ్డపై వారిని ఉంచి నదిలో నిషేధిత అలీవలలతో జాలర్లు చేపలను వేటాడం జరుగుతుంది. పట్టిన చేపలను మత్స్యకారులు ఉండే ప్రదేశంలోనే ఎండకు

మిగతా 2లో

# పాలమూరుపై సిఎం రేవంత్ మార్క్

- కాడ ఏర్పాటు, ఎత్తిపోతల పథకాలతో పేటకు మహర్దశ
- ఎమ్మెల్యేల పనితీరుపై ఆరా
- నామినేటెడ్ పదవుల నియామకంపై దృష్టి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** హైద్రాబాద్ నగరానికి సమీపంలో ఉన్న మహబూబ్‌నగర్ జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్క్ పాలన సాగుతుంది. ఈ జిల్లాకు చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో రాష్ట్ర రాజకీయాల్లో మహబూబ్‌నగర్‌కు ప్రస్తుతం ప్రత్యేకస్థానం ఏర్పడింది. కొడంగల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ప్రతినిధ్యం వహిస్తు న్న ఆయన ముఖ్యమంత్రి అయ్యాకా అనేక సార్లు జిల్లాలో పర్యటించారు. మరో సారి ఇక్కడికి రానున్నారు. నారాయణపేట జిల్లా అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. ఈ ప్రాంతంలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు గాని, సాగునీటి ప్రాజెక్టులు గాని, అందుబాటులో లేవు. రైల్వే ప్రయాణం అసలే లేవు. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నొ సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కొడంగల్, నారాయణపేట, మక్తల్ ఎత్తిపోతల పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రైతంగానికి సాగునీటి వసతి మెరుగు అయ్యే పరిస్థితి కన్పిస్తుంది. కొడంగల్ నియోజకవర్గంలో కాడ పేరిట అథారిటీ ఏర్పాటు చేయడం కూడా ఈ ప్రాంత అభివృద్ధికి దోహద పడుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోస్గిలో ఇంజనీరింగ్ కళాశాలను మరియు మహిళ డిగ్రీ కళాశాలను మంజూరు చేశారు. రోడ్డు సౌకర్యం కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కొడంగల్, కోస్గి పట్టణాలతో పాటు నారాయణపేట మక్తల్ పట్టణాలు కూడా త్వరిత గతిన విస్తరించేలా అక్కడ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న సందర్భంలో జిల్లాలోని 14 మంది ఎమ్మెల్యేలా పనితీరుపై కూడా ముఖ్యమంత్రి ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారింటీలతో పాటు అభివృద్ధి విషయంలో ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరు ఏవిధంగా ఉందో తెలుసుకుంటున్నారు. ముఖ్యంగా ఇప్పుడు చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేపై అధికారుల పనితీరుపై కూడా సియం రేవంత్ దృష్టి పెట్టినట్లు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే ప్రభుత్వం ఏర్పడ్డాకా నామినేటెడ్ పదవుల

మిగతా 2లో

## సిఎం రేవంత్ మార్క్

(మొదటిపేజీ తరువాయి)

కెటాయింపుల్లో మహబూబ్‌నగర్ జిల్లాకు ఏమెరకు న్యాయం జరిగింది అనే విషయం ఇక్కడి నాయకుల ద్వారా సమాచారం తెలుసుకుంటున్నారు. ఇప్పటికే పలుపోస్టులను కెటాయించిన సిఎం ఇక్కడి సీనియర్లకు భవిష్యత్తులో న్యాయం చేస్తారా? లేదా? అనేది వేచిచూడాల్సింది.

## కలెక్టర్ బంగ్లాకు హౌస్ హెూల్డ్ స్టిక్కర్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో భాగంగా చేస్తున్న హౌస్ హెూల్డ్ స్టిక్కరింగ్ శనివారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారిక బంగ్లాకు ఆ బ్లాక్ ఎన్యుమరేటర్ వేశారు. సర్వేకు వచ్చిన సిబ్బంది కలెక్టర్ బంగ్లాకు స్టిక్కర్ వేయగా, ఈ సందర్భంగా హౌస్ హెూల్డ్ స్టిక్కరింగ్, సర్వే ఎలా కొనసాగుతుందని కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## నవంబర్ 11 నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ ప్రాక్టికల్స్

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 11 నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ ప్రాక్టికల్స్ ప్రారంభమవుతాయని,వనపర్తి కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ రఘునందన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సైన్స్ గ్రూపుకు చెందిన విద్యార్థులు నవంబర్ 11 నుండి 26 వరకు డిగ్రీ మొదటి సంవత్సరం సెమిస్టర్ 2 ప్రాక్టికల్స్ తరగతులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు నిర్వహిస్తామని, విద్యార్థులు తమ ఐడి కార్డులతో హాజరు కావాల్సిందిగా తెలియజేశారు. 2021, 2022, 2023 సంవత్సరంకు సంబంధించిన విద్యార్థులు ఏబిసిఐడి, 2024 విద్యార్థులు డి ఈబిఐడిలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని, మొదటి రెండవ మూడవ సంవత్సరం సంబంధించి అడ్మిషన్లను ఈనెల 15 వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు.

## సమగ్ర సర్వేలో తప్పులు లేకుండా చూడాలి : సమగ్ర సర్వే జిల్లా ప్రత్యేక అధికారి. రవి



**వెల్దండ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక సమగ్ర సర్వేలో తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు నమోదు చేయాలని సమగ్ర సర్వే జిల్లా ప్రత్యేక అధికారి, ఐఏఎస్ జి రవి అన్నారు. శనివారం వెల్దండ మండలంలో ప్రారంభమైన సామాజిక ఆర్థిక సమగ్ర సర్వే నమోదు ప్రక్రియను జిల్లా ప్రత్యేక అధికారి రవి కల్వకుర్తి ఆర్డీవో శ్రీను నాయక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ.. సమగ్ర సర్వే చేయదలచిన ప్రతి ఒక్కరికి ముందస్తు సమాచారంతో ఇంటికి వెళ్లాలని సూచించారు. సూపర్వైజర్ ప్రజలకు ముందస్తు సమాచారం అందజేసేందుకు కృషి చేయాలన్నారు. మందస్తు సమాచారం లేకుండా సర్వే కోసం ఇంటికి వెళ్లిన సరైన పత్రాలు లేకపోతే సమయం వృధా అవుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి ప్రశ్నను ప్రజలకు వివరించి వారి నుంచి సమాచారం సేకరించాలని సూచించారు. సమగ్ర సర్వే పూర్తి స్థాయిలో చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్తీక్ కుమార్ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఆర్ ఐ శంకర్ నాయక్ . ఎంపీ ఓ లక్ష్మణ్ నాయక్. గ్రామ కార్యదర్శి గిరి. సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్. నాయకులకు కిష్టాలు. శివరాజ్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం చెన్నూరు గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ నాయకులుబత్తుల శ్రీశైలం కూతురు వివాహానికి శనివారం నాడు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై వధువును ఆశీర్వదించారు అదేవిధంగా మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు తెలుగు శేఖర్ నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశానికి ముందు రోజు ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు మాజీ మంత్రి వెంట తిరుపతి యాదవ్ శేషిరెడ్డి నాగరాజు రాంబాబు నారాయణరావు శ్రీనివాస్ రెడ్డి బిల్లా కంటి రాజు శేఖర్ శివకుమార్ చిట్యాల రాము కృష్ణారావు తదితరులు ఉన్నారు.

# నేడు శ్రీ కురుమూర్తి స్వామి ఆలయానికి సీఎం, రేవంత్ రెడ్డి రాక

### - ఘాట్ రోడ్డు నిర్మాణానికి సీఎం భూమి పూజ - భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ,డీఐజీ





**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** శ్రీ కురుమూర్తి స్వామి దర్శనానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు రానున్నారు. సీఎం రాక సందర్భంగా హెలిప్యాడ్ నుంచి స్వామివారి దర్శనానికి వెళ్లే ప్రాంతాలలో భద్రత ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, డిఐజిఎల్ఎస్ చౌహాన్ పరిశీలించారు.శనివారం హెలిప్యాడ్ వద్ద, దర్శనానికి వెళ్లే మెట్ల మార్గాన్ని, రాజగోపురం పక్కన భక్తులను ఉద్దేశించి ప్రసంగించే సభ స్థలాలను ఎమ్మెల్యే డీఐజీతో కలిసి పరిశీలించారు. ఆదివారం ఉదయం 10:30కు శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానానికి చేరుకుంటారు. రాజగోపురం పక్కన 110 కోట్లతో నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ తో పాటు స్వామి వారి గుట్ట పైకి ఘాట్ రోడ్డు నిర్మాణానికి సీఎం భూమి పూజ చేస్తారు.అక్కడ నుంచి భక్తుల దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీఎం రేవంత్ దర్శనానికి వెళ్తారు. దర్శనానంతరం రాజగోపురం ప్రక్కన స్టేజి పైనుంచి భక్తులను ఉద్దేశించి సీఎం మాట్లాడతారని ఎమ్మెల్యే తెలిపారు. 800 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు డిఐజి ఎల్ఎస్ చౌహాన్ తెలిపారు. వీరి వెంట దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఈవో మదనేశ్వర్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రాములు, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, సిఐ రామకృష్ణ ,ఎస్సై శేఖర్, తదితరులు ఉన్నారు. సంపు నిర్మాణానికి భూమి పూజ జాతరకు వచ్చే భక్తులకు మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారానికి గాను 200 కె.వి లీటర్ల సంపు నిర్మాణానికి శనివారం స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి భూమి పూజ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి దేవస్థాన అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నామని, జాతర మైదానంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత నిర్మాణాలను చేపడతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఈవో మధుమేశ్వ రెడ్డి, పాలకమండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం





**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల.చంద్రశేఖర్ రావును రాజ్యాంగ పదవిలో ఉండి శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా అనుచిత వ్యాఖ్యలను చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డి.ఎస్.పికి బి.ఆర్.ఎస్ వినతిపత్రం సమర్పించారు. కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సి.ఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బి.ఆర్.ఎస్ యువత,విద్యార్థి నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో దగ్ధం చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, బి.లక్ష్మయ్య, వాకిటి.శ్రీధర్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,కురుమూర్తి యాదవ్,వేణు గోపాల్ సార్, బండారు. కృష్ణ,నాగన్న యాదవ్, ఉంగ్లమ్. తిరుమల్, ఎర్ర. శ్రీను, డ్యానియాల్, ఎన్.సుబ్బు, %ూ.ని %.పాషా,కరుణాకర్, దేవర్లా.నరసింహ,బాబు నాయక్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన వారిలో సుర్యా వంశపు.గిరి,హేమంత్ ముదిరాజ్, జోహేబ్బ్ హుస్సేన్, చిట్యాల. రాము, స్టార్. రహీమ్, రామస్వామి, క్రాంతి, ఖాదర్షా.నందిమల్ల. అశోక్ జిల్లా మీడియా కన్వీనర్ ఉన్నారు.

## సర్వేకు ప్రజలు సహకరించాలి : ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, ఐఏఎస్ రవి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్, ఐఏఎస్ జి. రవి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో జరుగుతున్న కుటుంబ సర్వేను శనివారం ఆయన పరిశీలించారు, అనంతరం ప్రజలతో మాట్లాడి ఎన్యుమారెటర్లతో వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ అధికారుల పర్యవేక్షణలో సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు, ఆయన వెంట ఆర్డీవో శ్రీను నాయక్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, తహసిల్దార్ ఇబ్రహీం, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కృష్ణాలో... అలవితో... వేట...

(మొదటిపేజీ తరువాయి)

ఎండబెట్టి వాటిని రాత్రి సమయంలో వైజాగ్ లాంటి పెద్ద పెద్ద నగరాలకు ఇక్కడ నుండి చేపలను మాఫియా తరలిస్తుంటారు. వారి వారి ప్రదేశాలలో చదువుకోవలసిన చిన్నారులు కూడా ఈ అలవి వలల వేటకు వచ్చి వారి బంగారు భవిష్యత్తు జీవితాలు నాశనం అవుతున్నాయని చెప్పవచ్చు. కృష్ణానది లో జరుగుతున్న ఈ మాఫియా పై అధికారులు కన్నెత్తి చూడకపోవడం ఎంతో పరిపాటిగా ఉంది. కృష్ణ నదిలో అలవి వేట జరుగుతుందని మత్స్యశాఖ అధికారులకు తెలిసిన పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఆ శాఖపై దండిగా వినబడుతుంది. ప్రధానంగా కృష్ణా నదిలో అలవి వేట జరుగుతుందని మశశాఖ అధికారులకు కొంతమంది సమాచారం ఇచ్చిన ఆ శాఖ మరియు పోలీస్ రెవెన్యూ శాఖ ముగ్గురు కలిసి నిషేధిత అలవి పొలాలపై దాడులు చేసి నదిలో ఉన్న సంపాదన కాపాడి స్థానిక మత్స్యకారులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత వీరిపై ఎంతైనా ఉందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**కేసులు అయితే అవి మామూలే అంటున్న మాఫియా :** కృష్ణా నదిలో గత కొన్ని సంవత్సరాలు క్రితం అలివేల వేట కొనసాగుతూ వస్తుంది ఈ అలవి వలల వేటతో గుందిమల్ల గ్రామంలో వివాదాలు జరిగి మరణాయుధాలతో చంపుకునేంతవరకు అనేక సంఘటనలు జరిగాయి. కొన్ని నెలలపాటు ఆ గ్రామాలలో పోలీస్ పీకేటింగ్ వేసి ప్రజల ప్రాణాలను కాపాడవలసి వచ్చింది. అలాంటి సంఘటనలు జరగకుండా ప్రస్తుతం కృష్ణా నదులు అలివివేట కొనసాగిస్తున్న మాఫియా పై పోలీసు అధికారులు మత్స్యశాఖ రెవెన్యూ మూడు శాఖలు కలిసి నిషేధిత అలియువల్లతో వేటాడుతున్న వైజాగ్ ఒరిస్సా జాలర్ల పై ఉక్కు పాదం మోపి వాళ్లతో అలవి వేట ఆడిస్తున్న మాఫియా డాన్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో వైజాగ్ ఒరిస్సా జాలర్లపై పోలీసు అధికారులు దాడులు జరిపి నిషేధిత అలివి వలలను పట్టుకొని కేసులు చేసిన సందర్భాలు ఉన్నాయని చెప్పవచ్చు. ప్రస్తుతం జిల్లా పోలీసు అధికారి మరియు అధికారులు కృష్ణా నదిలో జరుగుతున్న అలవి వేటను అరికట్టి నిషేధిత అలవి వలలను పట్టుకొని కేసులు నమోదు చేయాలని ప్రజలు పోలీస్ అధికారులను కోరుతున్నారు. శాశ్వతంగా కృష్ణా నదిలో అలవి వేట జరగకుండా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని నది సంపదను కాపాడి స్థానిక మషాకారులకు జీవనోపాధి కల్పించాలని కోరుతున్నారు.

**నిఘ పెట్టేరా? :** ప్రస్తుతం కృష్ణా నదిలో ఒరిస్సా వైజాగ్ జాలర్లు అక్రమంగా నిషేధిత అలివివలలతో నదిలో ఉన్న సంపాదనను దోచేస్తూ జాలలను తొలకొచ్చిన మాఫియా పై మరియు రాత్రి సమయంలో అక్రమంగా నది సంపద వివిధ ప్రదేశాలకు తరలిస్తున్న వాటిపై పోలీస్ శాఖ మత్స్యశాఖ రెవెన్యూ శాఖ అధికారులు నిగపెట్టి వాటిని పూర్తిస్థాయిలో అరికడతారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒకవైపు అధికారులు స్థానిక మత్స్యకారులకు ఉపాధి కల్పించడానికి నదిలో లక్షల విలువ చేసే చేప పిల్లలను ప్రభుత్వం వదిలిపెడుతుందని చెప్పుకొస్తున్నారు తప్ప వాటిని తూచా తప్పకుండా మత్స్యశాఖ అధికారులు ఎందుకు పాటించకుండా నదిలో ఉన్న సంపదను గుడ్డుతో సహా నిషేధిత అలివి వలలతో వేటాడుతున్న వారిపై ఎందుకు ఉక్కు పాదం మోపుతాలేరని అనుమానాలకు దారితీస్తుంది. ఇకనైనా పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ మషా శాఖ అధికారులు నిఘా పెట్టి నడి సంపదను కాపాడుతారా లేదా అని వేచి చూడాల్సి ఉంది.

**నది సంపదను దోచేయకూడదు :** జిల్లా మత్స్యశాఖ అధికారి షకీలా: కృష్ణా నదిలో నిషేధిత అలివులలో చేప పిల్లలను పట్టకూడదు ఎవరైనా అలా నిషేధిత అలువలతో చేప పిల్లలను పట్టినట్లు అయితే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అలివి వలలను పట్టుకోవడం జరుగుతుంది. ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు స్థానిక మత్స్యకారుల కు ఉపాధి కొరకు కృష్ణా నదిలో లక్షల విలువచేసే చేపలను వదలడం జరిగింది.

**పై అధికారుల ఆదేశాలతో నిఘ పెడతాం :** కృష్ణా నదిలో అక్రమంగా అలివివేట ఆడుతున్న విషయం నాకు తెలియదు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటా పలవి అనేది నిషేధిత అలవి వేటకిందికి వస్తది దీని వెనకాల ఎవరున్నారనేది విచారణ చేసి నదిలో జరుగుతున్న అలివివేటను పూర్తిస్థాయిలో అరికడతాం.

**– ఎస్ఐ వెంకటస్వామి**

## ఉద్యోగ సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

### - ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుఖ్ హుస్సేన్

**పాలమూరు మేజర్‌న్యూస్:** దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం చేస్తుందని ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూక్ హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో దీర్ఘకాల పెండింగ్ సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరితే మంత్రులతో త్రిసభ్య కమిటీ వేసి చేతులు దులుపు కోవడం సరికాదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోకుండా మంత్రులతో త్రిసభ్య కమిటీ వేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. ముఖ్యమంత్రి తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మంత్రులకు అప్పజెప్పడం బాధకారం అన్నారు. ముఖ్య మంత్రి తలుచుకుంటే ఉద్యోగస్తుల సమస్యలు చిటికెలో పరిష్కారం అవుతాయని, వెంటనే ముఖ్య మంత్రి స్పందించి న్యాయం చేయాలని కోరారు.

## సమగ్ర సర్వే విజయవంతం చేయాలి



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** ఈరోజు అమ్రాబాద్ మండల పరిధిలో సమగ్ర కుటుంబ ఇంటింట సర్వే సంబంధించి 73 మంది ఎనమ రిటర్లను నియమించి మండలంలో ఉన్న 91 బ్లాక్లలో సర్వే కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులను మరియు ఐకెపి బుక్ కీ పరులను సి అర్ పి లను కొంతమంది పంచాయతీ కార్యదర్శులను తీసుకొని ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఇచ్చి వారికి సరిపడ మెటీరియల్ అందజేసి సర్వే ప్రారంభించడం జరిగినది మండల ప్రత్యేక అధికారి డాక్టర్ రజిని మేడం తాసిల్దార్ శైలేంద్ర కుమార్ ఎంపీడీవో వెంకటయ్య సూపర్వైజర్లు ఏఈ రుక్మాంగదా సందీప్ ఏపీవో ఈసీ రఘు రేనయ్య అందరు టీచర్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు ముఖ్యంగా సర్వే పారదర్శకంగా పకడ్బందీగా సక్రమంగా నిర్వహించాలని ఏనుమర్రేటర్లు సూచించడం జరిగింది ఇట్టి విషయంలో అందరు పంచాయతీ కార్యదర్శులు గ్రామ గ్రామాలలో టామ్ టామ్ చేయించి సర్వేకు సహకరించవలసిందిగా ప్రజలకు తెలియ చేయవలసిందిగా సూచించడం జరిగినది మండలంలో 10768నులకు గాను మొదటిరోజు 150 ఇళ్లలో సర్వే పూర్తి చేయడం జరిగింది రేపటి నుంచి ప్రతి గ్రామంలో నియమించబడిన ఎనిమరేటర్లు సర్వే కొనసాగించడం జరుగును కావున గృహ యజమానులు అందుబాటులో ఉండి ఇంటింటి సర్వే ను విజయవంతం చేయవలసింది దీనికి ప్రజలు అందరూ సహకరించాలి అని ఆయన కోరడం జరిగింది.

## ప్రారంభమైన కుల గణన సర్వే



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేలో భాగంగా ఈరోజు అధికారులు, ఎన్యూమరేటర్స్, గ్రామాలలో, కుటుంబాల వివరాలు సేకరిస్తున్నారు నిన్న మండలంలోని కొల్లూరు, గురుకుంట గ్రామాలలో,ఎంపీఓ బద్రు నాయక్,సర్వే వివరాలు సేకరించే విధానాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో కొల్లూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాజా మైనుద్దీన్(ఖాజా), మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గురుకుంట రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు,నరసింహులు,బుచ్చన్న కొల్లూరులో కృష్ణయ్య, జగన్,కృష్ణ గౌడ్, రాములు, గౌరయ్య, కుమ్మరి రవి, జహంగీర్, స్వామి శ్రీనివాస్ గౌడ్, చిన్నయ్య గురుకుంటలో మాజీ వార్డ్ మెంబర్ నాగమణి, దామోదర్, జావేద్, శ్రీహరి, జంగయ్య,వెంకటేష్,శ్రీను,భాస్కర్ రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నామాజీ కి సూర్యపేటలో ఘన సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** నరార్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ నీ బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. సూర్యాపేట జిల్లా సంస్థా గత కార్యశాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగు రావును జిల్లా అధ్యక్షుడు భాగ్యరెడ్డి శాలువాతో సన్మానించారు.బి జె పి పార్టీ సంస్థగా ఎన్నికల ఇంచార్జి గా పాల్గొన్న నాగురావు నామాజీ మాట్లాడుతు పటిష్టమైన కార్యవర్గాన్ని ఎన్నుకునీ పార్టీని బలోపేతం చేయాలని రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేయాలని పిలుపు నిచ్చారు.

## నేడు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం : జిల్లా కలెక్టర్ సీక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తెలిపారు అందుకోసం ఈనెల 10నఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డే.నిర్వహిస్తున్నట్లు తెలిపారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 01.01.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవడానికి ఈ రోజు నిర్వహించడం జరుగుతుందనీ, రేపు కూడా ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో నూతన ఓటరు నమోదుకు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సరి చేయుట, మరణించిన వ్యక్తుల వివరాలు తొలగించండంతో పాటు ఈ ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మారిన ప్రతి ఓటరు జాబితాలో మార్పుకు దరఖాస్తు చేసుకోవడానికి రేపు కూడా 10వ తేదీ ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఓటర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

## లోక్ అదాలత్ సేవలు గ్రామీణ స్థాయికి విస్తరింప చేయాలి

### - రక్తదానం చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి






**పాలమూరు మేజర్‌న్యూస్:** లోక్ అదాలత్ సేవలను గ్రామీణ స్థాయికి విస్తరింప చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి పాపిరెడ్డి అన్నారు. న్యాయ సేవ దినోత్సవం సందర్భంగా శుక్రవారం లోక్ అదాలత్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లోక్ అదాలత్ ద్వారా బాధితుల సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుతుందని తెలిపారు. న్యాయ సేవసేవలు విస్తరింప చేసేందుకు న్యాయవాదులు, ప్యానల్ అడ్వకేట్స్, వాలంటీర్లు పాత్ర కీలకం అన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాల్గొని రక్తదానం చేశారు. అన్ని దానాల కెల్లా రక్తదానం చాలా గొప్పదన్నారు. పలువురి ప్రాణాలను నిలబెట్టగలిగే ది రక్తదానం ఒక్కటే అని, డబ్బులతో వెలకట్టలేని గొప్ప అవకాశం రక్తదానం అని తెలిపారు. ఎలాంటి నష్టం లేనటువంటి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. న్యాయ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు రెండవ జడ్జి వి.శారదా దేవి, మూడవ అదనపు జిల్లా జడ్జి శ్రీదేవి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఇందిరా, సీనియర్ సివిల్ జడ్జి రాధిక, మూడవ జూనియర్ సివిల్ జడ్జి నిహారిక జుట్టుర్, బారా అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, పీ.వీ. నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ ఎన్ వి సుధాకిరణ్ టెక్నీషియన్స్ కల్పన, సంతోష్ పాల్గొన్నారు.

## గిరిజన తండాల్లో కుల గణనను పరిశీలిస్తున్న యూత్ కాంగ్రెస్ అచ్చంపేట తాలూక ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయక్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలంలోని బుడ్డతాండలో శనివారం జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను స్థానిక అధికారులతో కలిసి యూత్ కాంగ్రెస్ అచ్చంపేట తాలూక ఉపాధ్యక్షులు ముడావత్ శ్రీనివాస్ నాయక్ పరిశీలించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి స్టిక్కర్ వేయాలని హౌస్ లిస్టింగ్ సర్వే అనంతరం చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాల సమగ్ర వివరాలు సేకరణ చేయాలని ప్రజలు ఎలాంటి అపోహాలకు పోవద్దని వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. ఈ సర్వేకు ,గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.సర్వే నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఒక్క ఇంటిని కూడా వదలకుండా సర్వే చేయాలని నిర్వహణకు ఎన్యుమరేటర్లు శశిరేఖలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లహరి, అంగన్ వాడి టీచర్ రజిత,బుడ్డతాండ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్, శ్రీను, లక్ష్మన్ భాష, శివ, తులసి తదితరులు పాల్గొన్నారు.

## మైదానం చుట్టూ విద్యుత్ లైట్ల ఏర్పాటుకు సన్నాహాలు





**కోస్గిమేజర్ న్యూస్:** కోస్గి పట్టణ నడిబొడ్డున ఉన్న క్రీడా మైదానం చుట్టూ విద్యుత్ లైట్ల ఏర్పాటుకు కౌన్సిలర్లు భానునాయక్,తుడుం మంజుల శ్రీనివాస్ లు మంజూరు చేయించారు.శనివారం కోస్గి విద్యుత్ ఏ ఈ వెంకటేష్ తో కలిసి పట్టణంలోని కళాశాల మైదానంలో చుట్టూ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు కోసం సర్వే నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ కడా ఆధ్వర్యంలో కొనసాగే లైట్ల ఏర్పాటు పనులను త్వరితగతిన మొదలవుతుందని అన్నారు. మైదానంలో విద్యుత్ లైట్లను ఏర్పాటు వల్ల వాకర్స్ కు సౌలభ్యం మెరుగుపడుతుందని అన్నారు. కళాశాల చుట్టూ మొత్తం 15 స్తంభాల కోసం అనుమతులు తీసుకురావడం జరిగిందన్నారు. ఈసందర్భంగా వాకర్స్ క్లబ్ సభ్యులు వున్నారు.

## ముమ్మరంగా సర్వే చేపడుతున్న అధికారులు

**అలంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే ను రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రతి గ్రామ గ్రామాన ముమ్మ రంగా ఇంటింటి సర్వే ను చేపట్టారు. అందులో భాగంగా శనివారం రోజు



అలంపూర్ మండల పరిధిలోని లింగన్నవాయి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఓబులమ్మ ,ఇనుమరేటర్స్ బి .నాగరాజు ,ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే ను చేపట్టారు. మండల స్థాయిలో ఉన్న అధికారుల ఆదేశాల మేరకు ప్రతిరోజు వారికి ఇచ్చిన గ్రామాలలో పూర్తిస్థాయిలో సమగ్రంగా ఇంటింటి సర్వేను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో వీరు లింగనవాయి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి క్షుణ్ణంగా ఇంటింటి సర్వేను చేపట్టారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో అన్ని గ్రామాలలో కుటుంబ సర్వే పూర్తి కావాలని ఆదేశాలు ఇవ్వడంతో ప్రతి గ్రామంలో ఆయా కాలనీలలో అధికారులు కుటుంబ సర్వేను చేపట్టి క్షుణ్ణంగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంలో అధికారులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బాబు, జి మన్నెమ్మ, గ్రామ సిబ్బంది మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి సంస్థగా ఎన్నికల కార్యశాల

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** సంస్థాగత ఎన్నికల జిల్లా కార్యశాల ఈనెల 10న నారాయణపేట జిల్లా కేంద్రం లోని లక్ష్మి ఫంక్షన్ హాల్ లోమధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు ,మండల పదాధికారులు, జిల్లా మోర్చాలఅధ్యక్షులు,మండల సభ్యత్వ ప్రముక్,సహ ప్రముక్‌లు, సంస్థాగత ఎన్నికల ఇంచార్జిలు, సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు అందరు సమయానికి తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలంలోని ముస్కన్ పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం డీ సిఎం డైరెక్టర్ విండో చైర్మన్ పుట్టి ఈదప్ప పూజ కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వమే కొని,రోజుల వ్యవధిలోనే డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తుందన్నారు. సన్న రకాలకు 500 రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా రైతుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు శరణ్ నాయక్ మండల నాయకులు ఖాజ మైనోద్దిన్ బర్ల ఆనందు, అశోక్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ యువనాయకుడు అభిలాష్ మండల నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరంలో నిత్య అన్నదానానికి దాతల విరాళం

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామిని శనివారం అచ్చంపేట నియోజకవర్గం లింగాల



మండలం అంబటిపల్లి గ్రామ వాస్తవ్యులు వేమూరి శ్యామలమ్మ, బసవరాజ్ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం గతంలో కంటే చాలా అభివృద్ధి చెందిందని ఆలయానికి వచ్చే భక్తులకు నిత్య అన్నదానం నిర్వహించడం ఎంత సంతోషించదగ్గ విషయమని అందుకు తమ వంతుగా 25 వేల రూపాయలు విరాళంగా ఆలయ చైర్మన్ బీరం మాధవ రెడ్డికి అందజేశారు. విరాళం అందించిన దాత శ్యామలమ్మ బసవరాజులను శాలువా కప్పి సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవ శ్రీనివాసరావు, దేవస్థానం కార్యవర్గ సభ్యులు వాడకట్టు వినోద్ కుమార్, దాశరధి, పవన్ మరియు దాతల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో అట్టహాసంగా సాగిన సదరు ఉత్సవాల కార్యక్రమం

### - యాదవులందరూ కలిసికట్టుగా ఉత్సవాలను జరుపుకోవాలి వక్తల పిలుపు
### - విశిష్ట అతిథిగా పాల్గొన్న కుంభం శివకుమార్ రెడ్డి మరియు జిల్లా అధికారులు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని సిటిజన్ క్లబ్లో సదరు ఉత్సవాలపై సమీక్ష సమావేశం శనివారం రోజు ఉదయం 11 గంటల నుండి రెండు గంటల వరకు స్థానిక సిటిజన్స్ క్లబ్ ప్రాంగణంలో సదర్ నిర్వహణ కమిటీ మరియు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో "సదర్ సన్నాహక సదస్సు" జరిగింది. విశిష్టతగా పాల్గొన్న కుంభం శివకుమార్ రెడ్డి ప్రభుత్వ సహకారం గురించి తమ వంతు సహకారంగా విరాళం ప్రకటించి సభ్యుల చేత విరాళాలు ప్రకటింపజేసి ప్రోత్సహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ ప్రతినిధులుగా ఆర్డీవో డిఎస్పి తదితరులు సదర్ ఉత్సవం గురించి ప్రభుత్వం



తరపున సహకారం విషయంలో మాట్లాడగా, సదరు ఉత్సవాల పుట్టు పూర్వోత్తరాల గురించి అవసరం గురించి యాదవ మహాసభ నాయకులు రఘువీర్ యాదవ్ సత్య యాదవ్ తిరుపతి యాదవులు వివరించగా, యాదవులుగా మీరు మాధవులుగా మేము అందరము కలిస్తేనే సదరు ఉత్సవానికి మరింత రంగులు కలిసి వస్తాయని జరపడానికి యాదవులందరూ కలిసి వస్తే ప్రభుత్వం పూర్తి సహకరిస్తుందని ప్రభుత్వపరంగా చేయాలని నిర్ణయించడం సీఎం రేవంత్ రెడ్డికి మన అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు అంటూ తెలియజేశారు. కార్యక్రమంలో బాగంగా యాదవ నాయకులు సీఎంతో పాటు డివిజన్లోని ఎమ్మెల్యేలకు జిల్లా కలెక్టర్‌తో సహా ప్రభుత్వ అధికారులందరికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఈ ఉత్సవాలను ఈనెల చివరి వారంలో జిల్లా కేంద్రంలో బ్రహ్మాండంగా చేయడానికి అధికారులు అందరూ సహకరించాలని కోరినారు. సన్నగా సదస్సు స్థానిక ఎమ్మెల్యే ప్రతినిధిగా కుంభం శివకుమార్ రెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రతినిధులుగా స్థానిక ఆర్డిఓ జి రామచందర్, డి.ఎస్.పి ఎన్.లింగయ్య, డి పి ఆర్ ఓ రషీద్ ఖాన్, డివైఎస్ఓ శక్తి వెంకటేష్ పాల్గొనగా, అతిథులుగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్ , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సత్య యాదవ్ యాదవ సభ పట్టణ అధ్యక్షులు శశికాంత్ యాదవ్ వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు కాంట్రాక్టర్ బాలప్ప యాదవ్ ప్రధాన కార్యదర్శి బైరంకొండ నరసింహులు యాదవ్ మహా సభ జిల్లా కన్వీనర్ తిరుపతి యాదవ్ యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ వెంకటేష్ యాదవ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపాల్ యాదవ్ మరికల్ కృష్ణయ్య యాదవ్ జి చిన్నయ్య మేస్త్రి, సాసమూల బాలప్ప యాదవ్ యువ నాయకులు రాజేష్ యాదవ్ గారు చెన్నప్ప యాదవ్ యాదవ కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వీరంపల్లి శ్రీనివాస్ యాదవ్ యాదవ సభ జిల్లా కో కన్వీనర్ మన్నే బసవరాజ్ యాదవ్ యాదగిరి పటేల్ గారు, మద్దూర్ గీతాంజలి స్కూల్ అధినేత వెంకటేష్ యాదవ్ గూని బాలరాజు యాదవ్, బీసీ సేన వెంకటేష్ యాదవ్ సత్యప్ప యాదవ్ వెంకటేష్ మేస్త్రి యాదవ్ ఊషప్ప మేస్త్రి యాదవ్ జూనియర్ లడ్డుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ శనివారం మధ్యాహ్నం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆకస్మికంగా పరిశీలించారు. గన్నోజు లింగమూర్తి ఇంటిదగ్గర



వారి కుటుంబ వివరాలను స్వయంగా అడిగి తెలుసుకుని సర్వే ఫారంలో పొందుపరిచారు. ఒక్కొక్క కుటుంబంలోని అందరి సమగ్ర వివరాలను తెలుసుకొని ఖచ్చితమైన సమాచారాన్ని ఫారంలో నింపాలని పంచాయతీ కార్యదర్శి ఉమాదేవికి సూచించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో భాగంగా అధికారులు తమ ఇంటిని సందర్శించినప్పుడు ప్రతి ఒక్కరు సహకరించి తమ కుటుంబ సభ్యుల యొక్క పూర్తి వివరాలను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామ్ లాల్,ఎంపీడీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో జాకీర్ అలీ,మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ వెంకటయ్య మరియు సూపర్వైజర్ రామస్వామి, ఎన్యూ మరేటర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి మరియు గ్రామ యువకులు రాజవర్ధన్ రెడ్డి, మహేష్, చెన్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్‌కు ప్రభుత్వం వెంటనే ఐదు డీఎలు కొత్త పిఆర్సి ఇవ్వాలి : విశ్రాంత పిఈటి బి.గోపాలం

**మక్తల్ మేజర్ న్యూస్ :** ప్రతినెల రెండవ శనివారం మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలలో బి.గోపాలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో 40 మంది సభ్యులు పాల్గొని ,వారికి గల సమస్యలను తెలియజేయగా అధ్యక్ష కార్యదర్శులు బి. గోపాలం, బి.భాస్కర్ వాటిని పరిష్కరిస్తామని తెలియజేస్తూ, ప్రభుత్వము నుండి పెన్షనర్స్ కు రావలసిన ఆర్థికపరమైన డబ్బులు సకాలంలో రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇవ్వాల్సిన ఐదు డిఏలు, కొత్త పిఆర్సి ,నగదు రహిత వైద్య సేవలు అందించాలని రిటైర్మెంట్ అయిన విశ్రాంత ఉపాధ్యాయ ఉద్యోగులందరికీ వారికి



రావలసిన ఆర్థికపరమైన డబ్బులను వెంటనే చెల్లించాలని,పెన్షనర్స్ అందరూ ఈ నెల చివరి లోపల లైఫ్ సర్టిఫికెట్ ఎస్ టి ఓ కార్యాలయంలో అందజేయాలని వారు తెలిపారు .అలాగే పెన్షనర్స్ కు భవన నిర్మాణ కొరకు 300 గజాల కేటాయించాలని ప్రభుత్వానికి ,ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి విజ్ఞప్తి చేయడం జరిగింది. పెన్షనర్ జనార్ధన్ 84 సంవత్సరాల వయసులో ప్రతినెలా సమావేశానికి హాజరు అవుతున్నందుకు ఆయనను అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు అభినందించారు. శనివారం జన్మదినమైన దేవయ్యను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు అరుణ ,సుజాత, తులసప్ప, దేవయ్య ,రాములు, అశోక్ గౌడ్ ,సురేందర్, జగదీష్, సయ్యద్ మౌలానా, మల్లికార్జున్ ,సత్యనారాయణ 40 మంది సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

### - అధ్యక్షులుగా వనపర్తి నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా శ్యాంసుందర్ రెడ్డి

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రంలో గల శ్రీ శివ సీతా రామాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీని శనివారం గ్రామ పెద్దలు, యువకుల సమక్షంలో ఎన్నుకున్నారు. అలాగే ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులుగా అన్మగల్ల నర్సింలు, పట్లోళ్ల గోవర్ధన్ రెడ్డి, కప్పెరి బచ్చిరెడ్డి, ముంగనూరు మహిపాల్ రెడ్డిలతో పాటు మరి కొందరిని ఉపాధ్యక్షులుగా, కార్యదర్శులుగా, సహాయ కార్యదర్శులుగా, సలహాదారులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నూతన అధ్యక్షులు వనపర్తి నర్సింలు





మాట్లాడుతూ గ్రామ పెద్దలు, గ్రామ యువకుల సమన్వయంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించే దిశగా అడుగులు వేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ఆలయ కమిటీ నూతన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ కార్మికులకు శిక్షణ



**అమరచింత, మేజర్ న్యూస్:** గృహ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మేస్త్రీలకు, కార్మికులకు కార్మిక సంక్షేమ శాఖ ద్వారా లేబర్ కార్డు ఇన్సూరెన్స్ కార్డులు కలిగిన వారందరికీ నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు శిక్షకుడు బి. గంగాధర్ తెలిపారు. అమరచింత మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో గత తొమ్మిది రోజులుగా మేస్త్రీలకు గృహ నిర్మాణ రంగంలో పనిచేయుటకు నైపుణ్యతతో కూడిన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శనివారం విలేకరులతో గంగాధర్ మాట్లాడుతూ లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు కలిగిన కార్మికులకు లేబర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ నుంచి మేస్త్రీలకు గృహ నిర్మాణ రంగాలలో పనిచేయుటకు ఆధునీకరణ, నైపుణ్యత కలిగేటట్లు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అమరచింతలో నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు రెండో దఫాయని పేర్కొన్నారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే కార్మికులకు మధ్యాహ్న భోజనం, రోజు 300 రూపాయల ప్రకారం స్టైఫండ్ ఇస్తున్నారని తెలిపారు. ఈ శిక్షణ తరగతులు 15 రోజులపాటు ఉంటావని గంగాధర్ తెలిపారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత కార్మికులకు కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను ఇస్తారని ఆయన తెలిపారు.

## పేట జిల్లా జిఎచ్ఎం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల జిల్లా కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని ఆర్‌విఎస్‌హాల్‌లో జరిగిన ఈ ఎన్నికలలో నారాయణపేట జిల్లా కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఎన్నికల అధికారులు కృష్ణ, గిరిధర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులుగా కృష్ణ మండలం ముడుమాల్ జెడ్పీ ఎచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు నిజముద్దీన్, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి మండలం నిడ్జింత జెడ్పీ ఎచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కోశాధికారిగా బాలాజీ, రాష్ట్ర కౌన్సిలర్లగా శంకర్ నాయక్, సత్యనారాయణ సింగ్ లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఎచ్ఎంల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కలిసి ముందుకు పోతమన్నారు. కార్యక్రమంలోజి ఎచ్ఎం.లు కృష్ణ రెడ్డి, రామ చంద్ర చారి,శేఖరయ్య, గౌరమ్మ, కుసుమ, భారతి, చంద్రకళ, నగరత్న, గోవర్ధన్ పాల్గొన్నారు.

## బలిదుపల్లి శ్రీ శ్రీ శివ రామంజనేయ స్వామి దేవాలయానికి హుండీ బహుకరణ

**- దాతలు అక్కల పద్మ వెంకట్రాములు గౌడ్ దంపతులను అభినందించిన గ్రామస్తులు**



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ నగర్ జిల్లా అడ్డకల్ మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన అక్కల పద్మ వెంకట్రాములు గౌడ్" (%=ఙజ% కండక్టర్) గ్రామ దేవాలయానికి దంపతులు సంపాదనలో ఎంతో కొంత సమాజానికి గ్రామానికి సేవ చెయ్యాలనే ఆలోచన వారికి రావడం చాలా గొప్ప విషయం,అలాంటి ఆలోచనలు చేతల్లో చూపిన వారు అందరికి ఆదర్శం అవుతారు తమ సొంత ఊరు దేవాలయానికి తమ వంతుగా ఈ పుణ్య దంపతులు లాకర్ హుండీ ని 40 వేల రూపాయాతో తయారు చేపించి ఈరోజు దేవాలయంలో కార్తీక శనివారం సందర్భంగా శివుడికి రుద్రాబీషేకం ఆంజనేయస్వామి కి ఆకుల పూజ తర్వాత హుండీకి పూజా కార్యక్రమంలు పురోహితులు సురేష్,తారకేశ్వర్‌లచే గుడిలో పెట్టడం జరిగింది గ్రామ దేవాలయానికి చేసిన సహాయానికి దేవాలయ కమిటీ దంపతులను వేద పండితులు సురేష్,తారకేశ్వర్ చేత వారిని సన్మానించి ఆశీర్వచనాలు అందజేయడం జరిగింది గ్రామ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పద్మ వెంకట్రాములు గౌడ్ కుటుంబ సభ్యులు, గ్రామ మహిళాలు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో వివరాల సేకరణ

**- 8 పేజీలు 75 ప్రశ్నలు సిబ్బందికి మెటీరియల్ పంపిణీ - కుటుంబసభ్యులందరూ ఉండాల్సిన అవసరం లేదు**





**లింగాల, మేజర్ న్యూస్:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తొలి అంకం హౌస్ స్టిక్కరింగ్ ప్రక్రియ పూర్తికాగా శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ సిబ్బందికి ఇంటింటి సమగ్ర సర్వే మెటీరియల్‌ను ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీఓ చంద్రశేఖర్, నోడల్ అధికారి సీతారాం, లింగాల గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరాస్వామి తదితరులు పంపిణీ చేశా రు. ఎన్యూమారేటర్లు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి కుటుంబసభ్యుల వివరాలు నమోదును అధికారుల బృందం పరిశీలించి తగు సూచనలు చేశా రు. ఈ సర్వేలో కుటుంబ సభ్యులందరూ ఉండాల్సిన అవసరం లేదు. కుటుం బానికి సంబంధించిన వారు ఎవరో ఒకరు వివరాలు చెబితే చాలు.ఎన్యుమరేటర్లు నమోదు చేసుకుంటారని యంపిడివో ఆంజనేయులు తెలిపారు.

**సర్వే ప్రధాన ఉద్దేశం :** రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాలవారి అభ్యున్నతి కోసం సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగు పర్చడానికి తగిన ప్రణాళికలు రూపొందించ నున్నామని ప్రభుత్వం చెబుతోంది. ఇదే ఈసర్వే ప్రధాన ఉద్దేశమంటోంది.

**56 ప్రధాన,19 అనుబంధ ప్రశ్నలు :** సర్వేను ప్రశ్నావళి రూపంలో నిర్వహిస్తారు. ఇందుకోసం 56 ప్రధాన, మరో 19 అనుబంధ ప్రశ్నలకు(మొత్తం 75) పార్ట్-1, పార్ట్-2 కింద 8 పేజీల్లో సమాచారం సేకరిస్తారు. పార్ట్-1లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాల కింద సాధారణ, విద్య, ఉద్యోగ, ఉపాధి, భూములు, రిజర్వేషన్ ప్ర యోజనాలు, రాజకీయ, వలసల సమాచారం అడుగు తారు. పార్ట్-2 కింద కుటుంబ వివరాలు సేకరిస్తారు.

**ఇవి దగ్గర ఉంచుకోండి :** ఆధార్ కార్డు, రైతులైతే ధరణి పాస్పుస్తకం, స్థిరాస్తి, చరాస్తి వివరాలు దగ్గర ఉంచుకుంటే ఎన్యుమరేటర్లకు సర్వే సులువవుతుంది.

**పాస్ బుక్ నంబర్, ఎకరాలు చెప్పాల్సిందే..** భూ వివరాలు సేకరించే క్రమంలో ధరణి పట్టాదారు పాసుపుస్తకం నంబర్, భూముల రకం,ఎకరాల సమాచారం చెప్పాల్సి ఉంటుంది. నీటిపారుదల వనరు, కౌలు భూమి సాగు చేస్తున్నట్లయితే సాగు విస్తీర్ణ వివరాలు నమోదు చేస్తారు.

**రిజర్వేషన్ ఫలాలు పొందారా? :** విద్య, ఉద్యోగ పరంగా రిజర్వేషన్ విధానంతో ప్రయోజనం పొందినా, గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన పథకాల వివరాలు నమోదు చేస్తారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఈడబ్ల్యూఎస్ దృవపత్రాలు పొందారా? డీనోటిఫై చేయబడిన సంచార/పాక్షిక సంచార తెగకు చెందిన సమాచారాన్ని అవును, కాదు రూపంలో సేకరిస్తారు. రాజకీయ నేపథ్యంపై ప్రజాప్రతినిధిగా ప్రస్తుతం, పూర్వం ఏ పదవిలో ఉన్నారు. పదవీ కాలం, నామినేటెడ్ వివరాలు నమోదు చేస్తారు. ఈ ప్రశ్నావళి ప్రజాప్రతినిధులుగా పని చేసిన వారికే వర్తిస్తుంది.

**ఏమేం తెలుసుకుంటారంటే :** సాధారణ వివరాల కింద కుటుంబ యజమాని, సభ్యుల పేర్లు, సంబంధం, మతం,సామాజిక వర్గం, వయసు, మాతృభాష, ఆధార్ కార్డు నంబర్(ఇస్తే ఇవ్వొచ్చు), మొబైల్ నంబర్, దివ్యాంగు లైతే వైకల్యం, వైవాహిక స్థితి గురించి ఆరా తీస్తారు. విద్య వివరాల కింద పాఠశాలలో చేరిన నాటికి వయసు, విద్యార్హత,ఏ మాధ్యమంలో చదివారు,బడి మానేస్తే వివరాలు చెప్పాల్సి ఉంటుంది. ఇక, ఉద్యోగ, ఉపాధి వివరాలకు సంబంధించి ప్రస్తుతం చేసేపని, వృత్తి, ఉద్యోగ, ఉపాధి సమాచా రం, వార్షికాదాయం, ఒకవేళ వ్యాపారులైతే వార్షిక టర్నోవర్ చెప్పాలి. సంప్రదాయ కుల వృత్తులైతే ఆ వృత్తి కొనసాగిస్తున్నా రా? వృత్తితో కలిగిన వ్యాధి(ఉంటేనే) ఆదాయ పన్ను చెల్లింలా? అవును/ కాదు, బ్యాంకు ఖాతా ఉంది. లేదు వంటి వివరాలు నమోదు చేసు కుంటారు. వలసలకు కారణం కుటుంబీకుల్లో ఎవరైనా ఇతర దేశాలకు, రాష్ట్రాలకు వలస వెళ్తే ఆ వివరాల ను కూడా నమోదు చేస్తారు. వలస వెళ్లడానికి కారణంపై ఆరా తీస్తారు.

**ఫొటో తీయరు, పత్రాలు తీసుకోరు..**

సర్వేలో కుటుంబీకుల ఫొటోలు తీయరు. ఏలాంటి పత్రాలు తీసుకోరు. అంద రూ ఉండాల్సిన అవసరం లేదు.కుటుంబయజమాని ఉండి, ఆయా వివరాల ను చెబితే సరిపోతుంది. ఇచ్చిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతారు.

**ఆస్తులు, అప్పులు చెప్పాలి..**

గత ఐదేళ్లలో తీసుకున్న రుణాలు, ఎందుకు తీసుకున్నారు,ఎక్కడి నుంచి పొందారు.ఏదైనా వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల్లో పాల్గొంటే ఆ వివరాలు తీసుకుంటారు. పశుసంపద సంఖ్య సేకరిస్తారు. స్థిరాస్తి, చరాస్తి వివరాలతోపాటు రేషన్ కార్డు నంబర్(ఉంటే), నివాస గృహ విస్తీర్ణం (చదరపు గజాల్లో), నివాస రకం, గదుల సంఖ్య, తాగునీటి వనరు, విద్యుత్ సదుపాయం, మరుగుదొడ్డి,వంట కోసం వినియోగించే ఇంధనం వంటి వివరాలు సేకరిస్తున్నారు.

# సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నందిపేట భాస్కర్ డిమాండ్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలో కాళీ గా ఉన్న పోస్టుల్లో సీనియర్ మేట్లుగా పనిచేస్తున్న వారిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఒక ప్రకటనలో కోరారు. మండల కేంద్రంలో నిర్వహించిన సీనియర్ మేట్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్ట్ ఖాళీగా ఉన్న స్థానాల్లో అదేవిధంగా నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలో సీనియర్ మెట్లుగా విధులు నిర్వహిస్తూ గ్రామాల్లో ఉపాధి కూలీలను సమీకరించి పని ప్రదేశం దగ్గరికి తీసుకెళ్లి పని చేయించి ఆన్లైన్ హాజరు నమోదు చేసి మళ్లీ కూలీలతోపాటు ఇంటికి వచ్చేవరకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ కూలీలతో పాటు పనిచేస్తున్నారు. మెట్లకుపని భారం మోపుతూ కూలీలకు చెల్లించే వేతనం చెల్లిస్తున్నారన్నారు ఆన్లైన్ నమోదు ఫోటో క్యాప్చర్ వంటి పనులకు కూడా వచ్చిన వేతనంలోనే మొబైల్ రీఛార్జ్ కు ఖర్చవుతుంది అన్నారు పని భారంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రతి కూలి వెనక అదనంగా రెండు రూపాయలు వచ్చేదని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందన్నారు పనికి తగ్గ వేతనం రాక వచ్చే వేతనంలోనే మొబైల్ రీఛార్జ్ ద్విచక్ర వాహనాల పెట్రోల్ ఖర్చు అవుతుండగా మిగిలేది ఏమీ లేకపోవడంతో సీనియర్ మేట్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లు గా గుర్తించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చిన్న రాయుడు దశరథం పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : ఎంపీడీవో వెంకట్ రాములు





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో వెంకట్ రాములు తెలిపారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎన్యుమారెటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ సర్వేలో కుటుంబాల అన్ని వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు, సర్వేకు వచ్చే వారికి ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం సర్వే మెటీరియల్ ను ఎన్యుమారెటర్లకు ఎంపీడీవో వెంకట్రాములు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ నాయక్, ఎంపీ ఓ సునీత, ఎన్యుమారెటర్లు తదితరులు ఉన్నారు.

## ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో పాల్గొనే ఎన్యుమరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. శనివారం ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామంలోని తొమ్మిదో వార్డులో నిర్వహిస్తున్న సర్వేను కలెక్టర్ తనిఖీ చేశారు.అంగన్వాడి టీచర్ నారాయణమ్మ సర్వే నిర్వహిస్తున్న ఇంటిని పరిశీలించి సర్వేను తెలుసుకున్నారు. ఇంటి యజమానితో పాటు కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసి పొందుపరిచిన కోడ్ నెంబర్లను వేయాలన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పార్ట్ 1లో యజమాని వివరాలతో పాటు పార్ట్ 2 లో కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు వార్షిక ఆదాయం తదితర వివరాలను పొందుపరచాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏన్యుమరేటర్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిపిఓ శ్యాంసుందర్, తాసిల్దార్ నరేందర్, ఎంపీడీవో ఎండి అజర్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు 5000ల ఆర్థిక సహాయం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోమాల్ గ్రామంలో కుక్కింద రామచంద్రయ్య అకాల మరణానికి చింతిస్తూ పోమాల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో రామచంద్రయ్య అంత్యక్రియలకు 5000ల రుపాయలను ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు ఇట్యాల కృష్ణయ్య,గుట్టమీద నర్సింలు, కుక్క%శీ%ద రాములు,నర్సింహులు,జర్నలిస్టు కుమార్, మందుల యాదయ్య, కుక్కింద వెంకటయ్య,ఇట్యాల రాజశేఖర్, చింతకింది రాములు, శేఖర్, శ్రీను, నరసింహులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపలిటీ పరిధిలోని భగత్ సింగ్ నగర్ 22 వ వార్డుకు చెందిన భాను ప్రకాష్ యాదవ్ , మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్ , వనపర్తి %మీూా% తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది పాల్గొన్న నాయకులు మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ కౌన్సిలర్ నక్క రాములు ద్యారపోగు వెంకటేష్ టీపిసిసి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మరణించిన భాను ప్రకాష్ యాదవ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని. భరోసా ఇచ్చారు.

## సీఎం రేవంత్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకొని, మిఠాయిలు తినిపించుకున్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు దేశంలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎంతోమంది సరైన ప్రాతినిధ్యం లేక మరుగున పడ్డారని అలాంటి వారందరి లెక్కలు తీసేందుకు కులగణన దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.చంద్రకాంత్ గౌడ్, కట్ట సురేష్ కుమార్ గుప్తా, బి.గణేష్ కుమార్, గొల్లపల్లి నారాయణ, కోళ్ల వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మణ్, కావలి తాయప్ప, ఏ. రవికుమార్, వాకిటి శ్యామ్, హనుమంతు, ఆంజనేయులు, వెంకటేష్, కున్సి నాగేందర్, నాగేష్, అబ్దుల్ రెహమాన్, నూరుద్దీన్, ఫయాజ్, అసముద్దీన్, రహీం పటేల్, శంషొద్దీన్, కల్లూరి గోవర్ధన్ గుంతలిరవికుమార్, నరసింహులు గౌడ్, నీల గౌడ్, ధర్మరాజు, ప్రవీణ్ కుమార్, రాము, బోయ నరసింహ, నరసింహ, మధు, తిమ్మన్న, వాకిటి నాగరాజు, డి.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల 10వ జోనల్ క్రీడలకు సర్వం సిద్ధం

### - ఈ నెల 11నుండి 14 వరకు లింగాలలో క్రీడాపోటీలు - ఏర్పాట్లను పరిశీలించిన యస్ ఐ నాగరాజు



**లింగాల,మేజర్ న్యూస్ :** మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో బాలుర భాగంలో 10వ జోనల్ స్థాయి క్రీడలను పటిష్టంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, క్రీడలకు సర్వం సిద్ధం చేసినట్లు జోనల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ స్థానిక పిడి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం లింగాల రెసిడెన్షియల్ కళాశాల క్రీడామైదానంలో నిర్వహించే 10వ జోనల్ క్రీడల ఏర్పాట్లను ఎస్సై నాగరాజు పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జోనల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 11 నుండి 14 వరకు లింగాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల క్రీడా మైదానంలో 10వ జోనల్ స్థాయి బాలుర విభాగంలో అండర్ -14, అండర్ -17,అండర్-19 స్థాయిల్లో వాలీబాల్,ఫుట్ బాల్,కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ విభాగాలలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడల్లో మహబూబ్ నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలలోని 13 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల నుండి సుమారు 1105 మంది విద్యార్థులైన క్రీడాకారులు,13 మంది పిడీలు,13 మంది పిఈటిలు పాల్గొననున్నట్లు తెలిపారు.క్రీడలు సమర్థవంతంగా నిర్వహించేందుకు వివిధ స్థాయిలో 17 కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. క్రీడాకారులకు, వారి వెంట వచ్చే పీఈటీలు సిబ్బందికి మౌలిక వసతులను వసతులను కల్పించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని ఈ పోటీలు వెలికి తీస్తాయన్నారు. క్రీడా స్ఫూర్తితో ప్రశాంతమైన వాతావరణంలో క్రీడలు జరిగే విధంగా చర్యలుచబడుతూ పోటీలు విజయవంతం అయ్యే విధంగా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. నల్లమల అడవి ప్రాంతంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల ప్రతిష్టాత్మకంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని 13 గురుకులాల పదవ జోనల్ క్రీడలకు వేదిక కావడం హర్షనీయమని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు అన్నారు.క్రీడలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు క్రీడాకారులు క్రీడల పట్ల మక్కువ పెంచుకొని, ఈ ప్రాంతంలో క్రీడాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. గురుకుల కళాశాల ప్రాంగణంలో గోడలపై వేసిన వివిధ క్రీడలకు సంబంధించిన బొమ్మలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పీఈటి నారాయణ, సామాజిక కార్యకర్త శివ తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలను నమ్మవద్దు - జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎలాంటి సమస్యలు లేకుండా సజావుగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాజోలి మండలం పెద్దధన్వాడ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఈథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని అలంపూర్ శాసనసభ్యులు విజయుడు తొ కలిసి గ్రామ ప్రజలు నిరసన తెలుపుతున్నారని, ఈ వార్తను పొరపాటున సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను గ్రామంలో ప్రజలు అడ్డుకుంటున్నట్లు స్వతంత్ర వార్త టీవీలో ప్రసారం చేయడం పట్ల సంబంధిత రిపోర్టర్ ను అడగగా, వార్త పొరపాటున ప్రసరమైనట్లు తెలియజేయడం జరిగినదని, వచ్చిన ఇట్టి వార్తలో వాస్తవం లేదని, ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మకూడదని, అసత్య వార్తలు ప్రచురించరాదని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను నిర్వహించడం జరుగుతుందని, పొరపాట్లకు ఎలాంటి తావు లేకుండా ప్రణాళిక బద్ధంగా జిల్లాలో ఈరోజు ఉదయం నుండి అన్ని గ్రామాలలో సర్వే విజయవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ నిర్భయంగా పూర్తి సమాచారాన్ని ఇమ్యునరేటర్ లకు అందజేస్తూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# క్రికెట్‌కు అనుకూలంగా జిల్లా పోలీస్ గ్రౌండ్

### - పోలీస్ గ్రౌండ్‌లో క్రికెట్ పోటి - విజేతగా వనపర్తి జట్టు

### - జిల్లా ఎస్పీకి అభినందనలు తెలిపిన క్రికెట్ కోచ్ లు, క్రీడాకారులు





**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణంలోని పోలీసు క్రీడ మైదానంలో శనివారం వనపర్తి అభి క్రికెట్ స్పోర్ట్స్ అకాడమీ, మహబూబ్‌నగర్ పెవిలియన్ క్రికెట్ క్లబ్ అకాడమీ ఇరుజట్లు కలిసి పోటపోటీగా పెండ్లి క్రికెట్ మ్యాచ్ ఆడారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణంలో క్రీడా మైదానాన్ని క్రీడలు ఆడడానికి అనువుగా మార్చి క్రీడాకారులను ప్రోశ్చహించడం చాలా అభినందనీయమని వనపర్తి అభి క్రికెట్ స్పోర్ట్స్ అకాడమీ, మహబూబ్‌నగర్ పెవిలియన్ క్రికెట్ క్లబ్ అకాడమీ కోచ్‌లు క్రీడాకారులు అన్నారు. వనపర్తి, మహబూబ్‌నగర్ జట్టు వనపర్తి జట్టు పోటీపడటంతో వనపర్తి జట్టు విజయం సాధించింది. విజేతలకు జిల్లా ఎస్పీ రావుల గిరిజన బహుమతులు అందజేశారు. ఎస్పీ తో క్రికెట్ క్రీడాకారులు కలిసి క్రికెట్ ఆడడం చాలా సంతోషంగా ఉందని క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోస్ఛహించడం కోసం పోలీసు మైదానాన్ని క్ర క్రీడకు అనుకూలంగా మార్చామన్నారు. క్రీడ మైదానాన్ని క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా రాణించి దేశానికి రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బిసిఆర్బి ఇన్స్పెక్టర్,రవిపాల్ స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, శివకుమార్, వనపర్తి కి చెందిన అభి స్పోర్ట్స్ నుంచి క్రికెట్ కోచ్ శ్రీరాం బాబు, ,మహబూబ్ నగర్ పెవిలియన్ క్రికెట్ క్లబ్ పాషా, జిల్లా పోలీస్ గ్రౌండ్ నందు శిక్షణ పొందుతున్న క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అత్యాచారం జరిగి మూడు నెలలు గడుస్తున్నా బాధితులకు న్యాయం జరగలేదు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** అభయను అత్యాచారం చేసిన దోషలను వెంటనే శిక్షించాలని ఐద్వా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన ఉద్దేశించి జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మీ , మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ రాష్ట్రం, లోని ఆర్జి కార్ మెడికల్ జూనియర్ కాలేజీలో మెడికల్ జూనియర్ డాక్టర్ అభయ ను అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను శిక్షించాలని రౌండ్టేబుల్ సమావేశం సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అత్యాచారం జరిగి సుమారు మూడు నెలలు గడుస్తున్నా నేటికీ దోషులను గుర్తించి శిక్షించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని వారన్నారు. అధికార పార్టీ అండతో అత్యాచారాలకు పాల్పడుతున్న దుండగులను చట్టం శిక్షించకపోవడం వల్ల మహిళలపై హింస అత్యాచారాలు పెరుగుతున్నాయని వారు ఆవేదన వెలిబుచారు. ఇప్పటికైనా బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం దోషులను తేల్చి వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. రోజు దేశంలో అనేక ప్రాంతాల్లో పసి వయసు నుంచి పండు ముసలి వరకు మహిళల మీద అత్యాచారాలు జరుగుతున్నాయని అరికట్టే పాలకులు లేరని బిజెపి అధికారంలోకి వచ్చాక నాయకులే అత్యాచారాలకు పాల్పడి సమర్థించుకుంటున్నారని వారన్నారు. బిజెపి మహిళలను వంట ఇంటికే పరిమితం కావాలని కోరుకుంటుందని సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు అభివృద్ధిలో భాగస్వాములు కాకుండా సమాజం అభివృద్ధి చెందదని ఇప్పటికైనా బిజెపి పెద్దలు గ్రహించాలన్నారు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి అయినా నేటి ఆధునిక యుగంలో కూడా మహిళలను రెండో తరగతి పౌరులుగా చూడడం అన్యాయం అన్నారు .చట్టసభల్లో తెచ్చిన 33% బిల్లును తక్షణ ఆమోదించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మహిళా సాధికారికకు కేంద్ర ,రాష్ట్ర ,ప్రభుత్వాలలో 25 శాతం బడ్జెట్ కేటాయించి వారి రక్షణ ,విద్య, ఆరోగ్యం, ఉపాధికే ఖర్చు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో డ్రగ్స్, మద్యం, సెక్స్ సినిమాలు, సెక్స్ సాహిత్యం, వల్ల అత్యాచారాలు పెరుగుతున్నాయని తక్షణం వాటిని నియంత్రించాలని వారి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు కోశాధికారి కవిత ఉమా రేణుక రాణి శాంతమ్మ సుగుణమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి





**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగపూర్ గ్రామ శివారులో ప్రమాదవశత్ ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి సజీవదహనం అయి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం మేరకు దొడ్డి వెంకటేష్ (32) సం।।ఎ లు అనే వ్యక్తి తాను కౌలు చేస్తున్న పొలంలో పత్తి తెంపడానికి కూలీలను ట్రాక్టర్ లో తీసుకెళ్లాడు. వారిని అక్కడ దించేసి మధ్యాహ్నం వేరే పనుల నిమిత్తం ట్రాక్టర్ ను తీసుకెళ్తున్న క్రమంలో ప్రక్కనే ఉన్న గుంత పొలాల్లో తలకిందులుగా బోల్తా పడింది.చుట్టూ పక్కల ఉన్నవారు వెంటనే స్పందించి వెంకటేష్ ను కాపాడే ప్రయత్నం చేశారు. కానీ బోల్తా పడిన వెంటనే అందులోని డీజిల్ వెలుపలికి వచ్చి ట్రాక్టర్ మొత్తం మంటల్లో కాలిపోయింది, ప్రమాదం లో దాని కిందనే ఇరుక్కు పోయిన వెంకటేష్ సజీవంగా దహనం అయి మృతి చెందడం జరిగింది అని చెప్పారు. ఈ సంవత్సరం మొదట్లోనే వెంకటేష్ తండ్రి నిరంజన్ కూడా పొలంలో నీరు పరపెట్టడానికి వెళ్లి ప్రమాదవాసాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందడు తల్లి ఎల్లమ్మ కూడా గతంలో భవనం నుంచి పడి మృతి చెందింది .కాగా మృతుడు వెంకటేష్ కు భార్య పావని, కుమారుడు భారత్ తేజ (9),కూతురు చందన (5) ఉన్నారు. ఒకే సంవత్సరం లోనే కుటుంబ పెద్దలు ఇద్దరు మృతి చెందడం తో కుటుంబ సభ్యులు, బంధువులు అర్థానాధలు మిన్నటినవి, భార్య పావనిని ఓదార్చడం ఎవరివల్ల కాలేదు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సిపిఎం పార్టీ మహాసభలను జయప్రదం చేయండి



**అమరచింత, మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎంపార్టీ మండల నాయకులు బి. వెంకటేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డిపల్లె లో కార్యకర్తల సమావేశంలో వెంకటేష్ మాట్లాడుతూ ఈనెల 10, 11 తేదీలలో సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు జరుగుతున్నావని, ఈ మహాసభలకు సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టీ.సాగర్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. రైతులు, రైతు కూలీలు, వివిధ రంగాలలో పనిచేసే కార్మికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు శంకర్, గ్రామ నాయకులు రాజు, మల్లేష్, జగదీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలంలోని సింగారం గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు. గ్రామంలోని ఓ ఇంటి వద్ద జరుగుతున్న సర్వేను ఆమె దగ్గరుండి పరిశీలించారు. కలెక్టర్ సమక్షంలోనే ఎన్యుమ రెటర్ సర్వే ఫారంలో కుటుంబసభ్యుల వివరాలను ఎన్యుమ రెటర్ నమోదు చేశాడు. సర్వే ఫారంలో ఏమైనా అనుమానాలు వస్తే నివృతి చేసుకుని పూర్తి వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక సర్వే ఫారం నింపే వరకు ఎంత సమయం పడుతుందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఒక సర్వే ఫారం నింపి పూర్తి చేసేవరకు 20 నుంచి 30 నిముషాల సమయం పడుతుందని సర్వే సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ఎంపీడీవో వినోద్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కాలు పట్టివేత



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జక్లేర్ గ్రామంలో వాసవి కిరాణా షాపులో నిషేధిత గుట్కాలు పట్టుకున్న సంఘటన చోటుచేసుకుంది. యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జక్లేర్ గ్రామానికి చెందిన శెట్టి కృష్ణమూర్తి అనే వ్యక్తి వాసవి కిరాణం షాప్ లో శుక్రవారం సాయంత్రం మక్తల్ పోలీసులు తనిఖీ చేయగా తెలంగాణ ప్రభుత్వం నిషేధించబడిన గుట్కా పాన్ మసాలా, విమల, మీరజ్ లను కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా తీసుకువచ్చి దొంగతనంగా తన వాసవి కిరణం షాపు లో పెట్టుకొని అమ్ముతుండగా మక్తల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 28,623 రూపాయలు ఉంటుందని తెలిపారు. వీటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ ఐ వై.భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

## కొత్తగా ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలి : తహసిల్దార్ రవికుమార్



**అమరచింత, మేజర్ న్యూస్:** ఓటర్ జాబితాలో కొత్తగా ఓటర్ నమోదుకై రెండు రోజులపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ రవికుమార్ తెలిపారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన కొత్తగా ఓటర్ నమోదు కేంద్రాన్ని తహసిల్దార్ రవికుమార్ పరిశీలించారు. కొత్తగా ఓటర్ నమోదు చేసుకుని 18 ఏళ్ల యువతులు, 21 ఏళ్లు నిండిన యువకులు ఓటర్ జాబితాలో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఓటర్ నమోదు బూతు స్థాయి అధికారులు సమన్వయం పాటించి కొత్తగా ఓటర్లను నమోదు చేయుటకు కృషి చేయాలని రవికుమార్ ఆదేశించారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన ఓటర్ల జాబితా నమోదు కేంద్రాలలో స్పెషల్ డ్రైవ్ లో కొత్త ఓటర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, బిఎల్ఓ లు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



**వెల్దండ. మేజర్ న్యూస్ :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసిల్దార్ కార్తీక్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో లో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాన్ని తహసిల్దార్ సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. మండలంలోని 32 గ్రామపంచాయతీలలో 39 పోలింగ్ బూతులు లలో ప్రత్యేక ఓటర్ శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. ఫారం 8 ద్వారా ఓటర్ కార్డులు తప్పులు సవరించుకునే అవకాశం కలగని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శంకర్ నాయక్. తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ. మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చెరుకూరు గ్రామానికి చెందిన నీలం భాగ్యమ్మ. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ. మృతి చెందింది. శనివారం. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు. మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్. తమ ట్రస్టు ద్వారా మృతురాలి కుటుంబానికి మూడువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్. నాయకులు. రమేష్ గౌడ్. రామచంద్రయ్య గౌడ్. సురేష్ గౌడ్. గణేష్. తిరుపతి. రవి తదితరులు ఉన్నారు.

## సర్వేలో అవకతవకలకు తావు లేకుండా చూడాలి - జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సర్వేలో ఎలాంటి అవకతవ కలకు తావు లేకుండా పక్కాగా సర్వే నిర్వహిం చాలని జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం తెలిపారు. కల్వకుర్తి మం డల పరిధిలోని తర్నికల్ గ్రామంలో జరుగుతున్న కుటుంబ సర్వే ను శనివారం ఆయన పరిశీలించారు. అదనపు కలెక్టర్ దేవ సహాయం మాట్లాడుతూ సర్వేకు వచ్చిన ఎన్యుమారెటర్లకు ప్రజలు సహకరించాల న్నారు. సర్వేలో ఎలాంటి తప్పులకు చోటివ్వకుండా సర్వే నిర్వహించాలని సూచించారు, ఎన్యుమారెటర్లకు పలు సూచనలు సలహాలు చేశారు, ఆయన వెంట ఎంపీడీవో వెంకట్రాములు, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## తాడిపర్తిలో విషాద ఛాయలు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామంలో విషాదఛాయలు చోటుచేసుకున్నాయి గ్రామానికి చెందిన రాఘవేందర్ గౌడ్ ఆర్టీసీ డ్రైవర్ గా ఉప్పల్ డిపోలో %ఐవీ% డ్రైవర్ గాపనిచేస్తున్నాడు అయితే కర్ణాటకకు కారులో నలుగురు కలిసి వెళుతుండగా శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు అందరితో గ్రామంలో కలివిడిగా ఉంటూ అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

## నూతన వధూవరునికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రావుల



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** సీనియర్ మైనారి టీ సెల్ రాష్ట్ర నాయకులు సయ్యద్ అతావుల్లా తమ్ముడు సయ్యద్ ఖలీల్ కుమారుడు సయ్యద్ షాహిద్ అఫ్రీద్ వివాహము నారాయణపేట జిల్లా మక్తల్ లో ఘనంగా జరిగింది, వనపర్తి లో వలీమా దావత్ సందర్భంగా శనివారం ముందుగా మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే,బి.ఆర్.యస్. పార్టీ రాష్ట్ర నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పెళ్లి కుమారుడిని పూల మాలతో సన్మానం చేసి పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు,వారితో పాటు వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ , మున్సిపల్ కౌన్సిలర్ ఉంగ్లం అలేఖ్య తిరుమల్, నీల స్వామి , ఎర్ర శ్రీనివాసులు, టిడిపి గౌస్, నందిమల్ల రమేష్ , మహమ్మద్ వహీద్, కొత్తకోట బాలయ్య నాయుడు, రవీందర్, వారి కుటుంబ సభ్యులు సయ్యద్ అతావుల్లా , సయ్యద్ జమీల్ , సయ్యద్ ముదసర్ తదితరులు ఉన్నారు.

## గోశాల నిర్వాహకులకు సన్మానం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట మండల శివారులో నిర్వహిస్తున్న గోశాల నిర్వహణ కార్యదర్శి ఇరవైంటి సత్యనారాయణ ను పర్యవేక్షణ చేస్తున్న చంద్రశేఖర్ ను మార్కెట్ చైర్మన్ శ్రీనివాసులు గౌడ్ సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో చైర్మన్ రఘు యాదవ్ సత్య శిలా రెడ్డి కోకి వెంకటేష్ వెంకటయ్య నాగరాజు తదితరులున్నారు.

